

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా –తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

15 -10-2026 నుండి 21-10-2026

గత మూడు రోజులుగా వాతావరణం

గత మూడు రోజులుగా తెలంగాణలో సాధారణంగా ఎండతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 32-33 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21-22 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి.

రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో పాక్షికంగా మేఘావృతమైన వాతావరణం నుంచి ఎండతో కూడిన వాతావరణం కొనసాగవచ్చు. అక్టోబర్ 15 నుంచి 17 వరకు మేఘావృతం ఎక్కువగా ఉండే అవకాశం ఉండగా, 18 నుంచి 21 వరకు ఎండ తీవ్రత కొంత పెరిగే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజులలో వర్షపాత సూచనలు చాలా తక్కువగా ఉన్నాయి.

సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత: 32.3°C

సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 21.1°C

మొదటి రోజు (15/10/2026 08:30 గంటల నుండి 16/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.) తో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

రెండవ రోజు (16/10/2026 08:30 గంటల నుండి 17/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.) తో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

మూడవ రోజు (17/10/2026 08:30 గంటల నుండి 18/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.) తో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

నాలుగవ రోజు (18/10/2026 08:30 గంటల నుండి 19/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.) తో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

ఐదవ రోజు (19/10/2026 08:30 గంటల నుండి 20/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.) తో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది

కూరగాయలు

- పాడి వాతావరణం కొనసాగే అవకాశం ఉన్నందున, పంటల్లో కలుపు మొక్కలను నియంత్రించి నేలలోని తేమను సంరక్షించాలి. పంట కీలక దశల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైనప్పుడు నీటిని అందించాలి. అదేవిధంగా, బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటిని పొదుపు చేసే నీటిపారుదల పద్ధతులను రైతులు పాటించాలి.

- అధిక ఉష్ణోగ్రతలు, పాడి వాతావరణ పరిస్థితులు కూరగాయ పంటల్లో బూడిద తెగులు వ్యాప్తికి అనుకూలంగా ఉంటాయి. ఒకవేళ తెగులు లక్షణాలు కనిపించినట్లయితే, ప్రొపికోనజోల్ 25% EC మందును లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

- మిరప

    - పాడి వాతావరణం తర్వాత తక్కువ వర్షపాతం లేదా స్వల్ప జల్లులు కురిసే అవకాశం ఉన్నందున, డ్రిప్ (బిందు) సేద్యం ద్వారా తగినంత తేమను అందిస్తూ, పొలాన్ని కలుపు మొక్కలు లేకుండా ఉంచడం ద్వారా మంచి గాలి ప్రసరణ ఉండేలా చూడాలి.

    - మిరపలో డైబ్యాక్ తెగులు నివారణకు, తెగులు సోకిన భాగానికి దిగువన కత్తిరించి, వాటిని తొలగించి నాశనం చేయాలి. అనంతరం కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 2.5–3 గ్రా./లీటరు నీటికి లేదా మాంకోజెబ్ @ 2–2.5 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- మామిడి

    - చెట్టు బెరడులో ఉన్న తేనె మంచు పురుగులను నివారించడం కొరకు ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

    - పూత వచ్చే వరకు మామిడి తోటకు నీరు పెట్టడం ఆపివేయాలి.

- జామ

    - టీ దోమ మరియు గజ్జి తెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. అనంతరం లాంబ్డా-సైహలోథ్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున పిచికారీ చేయాలి.

    - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 8–10 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి - స్వల్ప వర్షపాతం లేదా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నందున, వర్షం తగ్గిన తర్వాత, నిమ్మతోటలలో గజ్జితెగులు సోకకుండా, ముందు జాగ్రత్తగా కాపర్ ఆక్సిక్లోరైడ్ **50 WP @ 3** గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీచేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు
  - వర్షాభావ పరిస్థితి వారం మొత్తం కొనసాగుతున్నందున అవసరమైన మేరకు నీటిపారుదల అందించాలి. తేలికపాటి నేలలైతే 3 నుండి 5 సార్లు, బరువైన నేలలైతే 2 నుండి 3 నీటి తడులు ఇవ్వాలి.
  - పసుపులో కాండం తొలుచు పురుగు నివారణకు 0.5 మీ.లీ /లీటరు లేదా ఫ్లుబెండమైడ్ 0.3 మీ.లీ/లీటరుకు ఉండే విదంగా మొక్క మోదళ్ల దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా అందించాలి.
- అల్లం - అల్లంలో ఆకుముడత పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేసుకోవాలి.
- ఆయిల్ పామ్
  - రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పొడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ముదురు తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 220–270 లీటర్ల నీరు, లేత తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 110–140 లీటర్ల నీరు అందించాలి.
  - పొడి వాతావరణ పరిస్థితుల్లో ప్రతి ఎకరానికి నెలకు 5 కిలోల యూరియా, 3 కిలోల DAP మరియు 10 కిలోల MOP ఫర్టిగేషన్ ద్వారా అందించాలి.

పూలు

- **గ్లాడియోలస్** - దుంపలను నాటడానికి లేదా విత్తుకోవడానికి ఇది ఎంతో అనుకూలమైన సమయం. ఫ్యుసేరియం తెగులు సోకకుండా ఉండటానికి, నాటడానికి ముందే దుంపలను (కార్మ్‌లను) కిలో గ్రాముకు 2–2.5 గ్రాముల క్యాప్టాన్ లేదా థైరామ్ వంటి శిలీంధ్ర నాశినితో శుద్ధి చేయాలి.
- **చామంతి మరియు బంతి**
  - ఎల్ నినో (El Niño) ప్రభావం వల్ల కలిగే తీవ్రమైన వేడి మరియు తేమ కొరత (ఒత్తిడి) నుండి చామంతి, బంతి పంటలను కాపాడుకోవడానికి మరియు పూల నాణ్యతను పెంచడానికి: మొగ్గ తొడిగే ప్రారంభ దశలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, పూల పరిమాణాన్ని గరిష్టం చేయడం మరియు పూల రంగు మెరుగుపరచడం కోసం లీటరు నీటికి 4–5 గ్రాముల NPK 13:00:45 తో పాటు బోరాన్ మరియు జింక్ సూక్ష్మ పోషకాలను కలిపి ఆకులపై పిచికారీ చేయాలి.
  - తీవ్రమైన ఎండ వేడి నుండి పంటలను కాపాడుకోవడానికి మరియు ఆకుల ద్వారా జరిగే అధిక నీటి నష్టాన్ని (బాష్పోత్సేకం) తగ్గించడానికి, పొలం పై భాగంలో 35% నుండి 50% నీడను ఇచ్చే తాత్కాలిక షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలి.